క్లుప్తంగా

భగవద్గీత శ్లోకాల పోటీలు

ప్రొద్దుటూరు కల్చరల్: ఇస్కాన్ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకాల పోటీలను నిర్వహించనున్నట్లు ఇస్కాన్ ప్రతినిధులు శబరీష్, రామ్మోహన్, రాధపాదప్రభు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చిన్నారుల్లో ఆధ్యాత్మిక వికాసాన్ని పెంపొందించేందుకు 6వ తరగతి నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. డిసెంబరు 1న ఇస్కాన్‌లో జరిగే మొదటి ఎంపికలో 15 శ్లోకాలు, 8న నిర్వహించే ఎంపికలో 30 శ్లోకాలు వాటి భావాలు చెప్పాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 21వతేదీలోపల విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, విజేతలకు వరుస బహుమతులుగా వరుసగా రూ.10 వేలు, రూ.5 వేలు, రూ.2,500 అందిస్తామని వివరించారు. మరిన్ని వివరాలకు 8520027510, 6303474393 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు నివాళి


వుండేల మునిరెడ్డి (ఫైల్)

ప్రొద్దుటూరు: వైఎస్సార్ సీపీ ముఖ్య కార్యకర్త, మాజీ విద్యాకమిటీ చైర్మన్ వుండేల మునిరెడ్డి గుండెపోటుతో గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాచమల్లు శివప్రసాదరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

16న మహాజన సభ

ప్రొద్దుటూరు: స్థానిక కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ రెండవ మహాజన సభ ఈ నెల 16న ఆదివారం ఉదయం 11 గంటలకు స్టోర్స్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు అధ్యక్షురాలు గజ్జల కళావతి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చిస్తామని, సభ్యులందరూ హాజరు కావాలని ఆమె కోరారు.

ఇసుక అక్రమ రవాణాపై చర్యలు

ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలం చౌడూరులో ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు చర్యలు చేపట్టారు. రూరల్ ఎస్ఐ మహ్మద్ రఫీ గ్రామంలో విచారించి అనధికారికంగా గేట్ సొమ్ము వసూలు చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇసుక తవ్వకాలు చేపట్టకుండా గోతులు తీయించారు.

ఇంటర్న్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక

చాపాడు: స్థానిక చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ) కళాశాల ఫైనలియర్ విద్యార్థులు 15 మంది జీ టెక్ జైన్ కంపెనీ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డా.శృతి తెలిపారు. గురువారం నిర్వహించిన ఇంటర్న్‌షిప్ సెలక్షన్స్‌లో 241 మంది పాల్గొనగా 15 మంది ఎంపికయ్యారు. విద్యార్థులను కరస్పాండెంట్ డా.వి.జయచంద్రారెడ్డి, అకడమిక్ డీన్ డా.జి.శ్రీనివాసులరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.


మద్యం దుకాణం తొలగించండి

కలసపాడు : స్థానిక స్టేట్‌బ్యాంకు ఎదురుగా ఉన్న సాయిబాబా వైన్‌షాపును తొలగించాలని కెవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. కలసపాడులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైన్స్‌షాపుతో బ్యాంకుకు వచ్చే కస్టమర్లకు ఇబ్బందిగా ఉందని, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యకాస మండల కార్యదర్శి సుదర్శన్ పాల్గొన్నారు.

108 సిబ్బంది సమ్మె నోటీస్

బ్రహ్మంగారిమఠం/ప్రొద్దుటూరు క్రైం: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 108 సిబ్బంది గురువారం బ్రహ్మంగారిమఠం, ప్రొద్దుటూరు, పోరుమామిళ్ల ఎంపీడీఓ, తహసీల్దారులకు గురువారం వినతిపత్రం అందజేశారు. 108ను ప్రభుత్వమే నిర్వహించాలని, వేతన స్లాబ్స్‌ను అప్‌డేట్ చేయడంతోపాటు వేతనాలు పెంచాలని కోరారు. ఈ నెల 25వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు వెళతామని గురువారం సమ్మె నోటీసు ఇచ్చారు.

పకడ్బందీగా ఎన్నికలు


అవగాహన కల్పిస్తున్న ఆర్డీఓ చంద్రమోహన్

బద్వేలు అర్బన్ : త్వరలో జరగనున్న నీటి యాజమాన్య సంఘాల ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు కృషి చేయాలని ఆర్డీఓ చంద్రమోహన్ తెలిపారు. ఆర్డీఓ కార్యాలయ సభా భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బద్వేలు డివిజన్ పరిధిలో 70 నీటి యాజమాన్య సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. క్రిష్టారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

వైఫల్యాలు కప్పిపుచ్చేందుకే తప్పుడు కేసులు

బద్వేలు అర్బన్ : కూటమి ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే సోషల్ మీడియా యాక్టివిస్టులపై తప్పుడు కేసులతో వేధిస్తోందని వైఎస్సార్‌సీపీ బద్వేలు నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరువిశ్వనాథరెడ్డి అన్నారు. పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసముంటున్న శ్రీనివాసులరెడ్డి కుటుంబ సభ్యులను ఇటీవల పోలీసులు వేధించిన నేపథ్యంలో గురువారం విశ్వనాథరెడ్డి శ్రీనివాసులరెడ్డి వారిని పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ శ్రీనివాసులరెడ్డి ఇంటికి వచ్చిన పోలీసులు మహిళలను భయభ్రాంతులకు గురిచేయడం దారుణమన్నారు. ఎవరూ భయపడవద్దన్నారు. ఓబుల్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, వీరారెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

మీకు ఆదాయం.. మాకు నష్టాలా?

- ఆర్టీసీ బస్టాండ్ రహదారిలో కంచె ఏర్పాటుకు నిర్ణయం
- నిరసన తెలిపిన వ్యాపారులు


కంచె వేసేందుకు మార్కింగ్ ఇస్తున్న ఆర్టీసీ అధికారులు

మైదుకూరు: బస్టాండ్ ఆవరణలో స్థలాలు లీజుకు తీసుకొని వ్యాపారాలు చేసుకుంటున్న వారికి నష్టం కలిగినా పర్వాలేదు.. సంస్థకు ఆదాయం వస్తే చాలు అన్నట్టుగా మైదుకూరు ఆర్టీసీ డిపో అధికారులు వ్యవహరిస్తుండటం పట్ల వ్యాపారుల నుంచి నిరసన వ్యక్తం అవుతోంది. ఆర్టీసీ బస్టాండ్‌లోకి ప్రవేశించే దారిలో ఉన్న దుకాణాల వద్ద మోటార్ బైక్‌లను పార్కింగ్ చేస్తున్నారనే నెపంతో రహదారికి ఇరువైపులా ఇనుప కంచెను ఏర్పాటు చేయాలని డిపో అధికారులు నిర్ణయించడం పట్ల వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు.. మైదుకూరు ఆర్టీసీ బస్టాండ్‌లోకి ప్రవేశించేందుకు ఇరువైపులా రహదారులు ఉన్నాయి. ప్రయాణికులకు ప్రత్యేక రహదారి లేకపోవడంతో బస్సులతో పాటే అదే రహదారులపై వారు రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ఆ విధంగా రాకపోకలు సాగిస్తూ గతంలో పలువురు ప్రయాణికులు బస్సులు ఢీకొని మృత్యువాత పడ్డారు. ప్రయాణికులకు సౌకర్యాలు లేకున్నా సంస్థకు ఆదాయం వస్తే చాలు అన్నట్టుగా కొన్నేళ్ల నుంచి ఆర్టీసీ బస్టాండ్‌లోకి ప్రవేశించే దారికి ఇరువైపులా ఉన్న స్థలాలను అధికారులు లీజుకు ఇస్తున్నారు. ఆ స్థలాల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకొని కొందరు పలు వ్యాపారాలను చేస్తున్నారు. ఒక్కో దుకాణానికి రూ.20వేల నుంచి రూ.25వేలు అద్దె చెల్లిస్తున్నారు. హోటళ్లు, టీ దుకాణాల వద్దకు మోటార్ బైకుల్లో వచ్చే వారు తమ మోటార్ బైకులను దుకాణాల వద్ద పార్కింగ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని ఇన్నేళ్లుగా పట్టించుకోని అధికారులు ఉన్న ఫలంగా మోటార్ బైకులు అనధికారికంగా పార్కింగ్ చేస్తున్నారంటూ దారికి ఇరువైపులా ఇనుపకంచె వేసేందుకు గురువారం మార్కింగ్ చేశారు. విషయం తెలుసుకున్న షాపుల నిర్వాహకులు టీ తాగేందుకు, హోటళ్లలో భోజనం చేసేందుకు వచ్చేవారు మోటార్ బైకులను ఎక్కడ పెట్టుకోవాలి అంటూ డిపో మేనేజర్‌ను ప్రశ్నించారు. మీకు ఆదాయం వస్తే చాలా మాకు వ్యాపారాలు జరగొద్దా అంటూ నిలదీశారు. ఇదే విషయాన్ని అక్కడ మార్కింగ్ పనులు పరిశీలిస్తున్న డిపో మేనేజర్ శ్రీరామ్‌ను సాక్షి ప్రశ్నించింది. దీనిపై డిపో మేనేజర్ స్పందిస్తూ ఆర్టీసీ స్థలాల్లో దుకాణాలు పెట్టుకునేందుకు అనుమతి ఉందని, మోటార్ బైక్‌లను పార్కింగ్ చేసుకునేందుకు అనుమతి లేదన్నారు. దుకాణాల వద్ద మోటార్ బైకులను అనధికారికంగా పార్కింగ్ చేస్తున్నారని తెలిపారు. అయితే ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రోజూ పార్కింగ్ చేస్తున్న కార్లు, ట్రాక్టర్లు, ఆటోలకు అనుమతి ఉందా అని అడగగా ఆయన సమాధానం దాటవేశారు. మోటార్ బైకులు అనధికారికంగా పార్కింగ్ చేయడం వల్ల బస్సుల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ దృష్టికి పోవడంతో కంచెను ఏర్పాటు చేయాల్సిందిగా ఎమ్మెల్యే సూచించారని డీఎం పేర్కొన్నారు. ఆ మేరకే తాము కంచె ఏర్పాటు చేస్తున్నట్టు తెలియజేశారు. అయితే దుకాణాల ఏర్పాటుతో ముందే కుంచించుకుపోయిన దారికి ఇరువైపులా కంచె వేయడం వల్ల బస్సుల రాకపోకలకు, ప్రయాణికులకు మరింత ఇబ్బందిగా మారుతుంది కదా అని అడుగగా డీఎం అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఏదేమైనా వేల రూపాయలు బాడుగలు చెల్లిస్తూ వ్యాపారాలు చేసుకుంటున్న దుకాణాదారులకు కస్టమర్లు వచ్చేందుకు వీలు లేకుండా ఇనుప కంచెను ఏర్పాటు చేయడం వారికి తీవ్ర నష్టం కలిగించే విషయమే. ఈ విషయంపై ఆర్టీసీ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని దుకాణాదారులకు న్యాయం చేయాల్సి ఉంది.

అద్దె చెల్లించలేం



మేము నడుపుకొంటున్న దుకాణాలకు అడ్డంగా కంచెను వేస్తే మా వ్యాపారాలు పడిపోతాయి. కస్టమర్లు తమ బైకులను ఎక్కడో పెట్టి నడుచుకుంటూ మా దుకాణాలకు వస్తారా? కస్టమర్లు రాకపోతే మేము ఆర్టీసీకి అద్దె ఎలా చెల్లించాలి. కంచె వేసి మా వ్యాపారాలను దెబ్బతీస్తే అద్దె చెల్లించలేం. అధికారులు మాకు న్యాయం చేయాలి.

– జి.బషీర్, టీ అంగడి యజమాని

ఘనంగా బాలల దినోత్సవం


ప్రొద్దుటూరు కల్చరల్: పోటీల్లో విజేతలకు మొక్క అందజేస్తున్న శ్రియారెడ్డి, యాజమాన్యం


ఖాజీపేట: బహుమతులు అందుకున్న విద్యార్థులతో అధికారులు

ప్రొద్దుటూరు కల్చరల్: పట్టణంలోని పలు పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. స్థానిక గీతాంజలి హైస్కూల్‌లో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బాలలదినోత్సవ ప్రాముఖ్యతను పాఠశాల చైర్మన్ శ్రియారెడ్డి చిన్నారులకు వివరించారు. పోటీల్లో విజేతలకు మొక్కను బహుమతిగా అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. శివరామిరెడ్డి, సూర్యకుమారి పాల్గొన్నారు.

- రామేశ్వరం బాల,బాలికల గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. రచయిత జింకా సుబ్రహ్మణ్యం నెహ్రూ గొప్పతనాన్ని దేశానికి చేసిన సేవను వివరించారు. రాజశేఖరరాజు, వెంకట కొండయ్య, ఇబ్రాం సాహెబ్, రవిబాబు, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు: బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ బి.సిద్ధేశ్వరరావు, కరస్పాండెంట్ జి.హుస్సేన్‌రెడ్డి, రూరల్ సీఐ బాలమద్దిలేటి గురువారం బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

- స్థానిక పుట్టపర్తి నారాయణాచార్యుల ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు ఎంఈఓ సావిత్రమ్మ, రచయిత జింకా సుబ్రహ్మణ్యం తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోపీనాథరెడ్డి, రవీంద్రుడు, తిరుపతమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు భావిభారత పౌరులుగా ఎదగాలి

బద్వేలు అర్బన్: విద్యార్థులు కష్టపడి చదివి భావి భారత పౌరులుగా ఎదగాలని సీనియర్ సివిల్ జడ్జి వై.జె.పద్మశ్రీ తెలిపారు. స్థానిక సిద్దవటం రోడ్డులోని బీసీ హాస్టల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దేశాభివృద్ధి విద్యార్థుల చేతుల్లోనే ఉందని అన్నారు.

పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో..

జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ మీనాక్షిరెడ్డి, గంగన్న, పుల్లయ్య, పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాలలో..

జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని గురువారం చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు పెంచలయ్య, ఎం.విజయకుమార్ పాల్గొన్నారు.

అట్లూరు: స్థానిక గ్రంథాలయంలో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి గ్రంథాలయ అధికారి ఎం.సుధాకర్ నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచు ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపేట: ఖాజీపేటలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలతోపాటు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి ఎంపీడీఓ దివిజా సంపతి, ఎంఈవో స్వర్ణలత బహుమతి ప్రదానం చేశారు.

మైదుకూరు: పట్టణంలో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు.

బ్రహ్మంగారిమఠం: మండలంలోని నరసన్నపల్లె ఆర్ఎం ఉన్నత పాఠశాలలో స్థానిక హెచ్ఎం మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్, ఫాదర్ శ్యామ్ ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమావేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం

మైదుకూరు: పుస్తక పఠనంతోనే విద్యార్థులు విజ్ఞానాన్ని పొందుతారని మైదుకూరు జెడ్పీ బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు గోశెట్టి రామమోహన్ తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం ఆయనతోపాటు గ్రంథాలయ నిర్వాహకుడు శ్రీనివాసరావు, పలువురు ఉపాధ్యాయులు జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. సూర్యనారాయణరెడ్డి, ఆవుల శ్రీనివాసులు, మీసాల మునెయ్య, ప్రభాకర్, తోట రామమోహన్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

చాపాడు : గ్రంథాలయాను విద్యార్థులు, యువత, మేధావులు వినియోగించుకోవాలని మండల విద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ వారోత్సవాలను మొదలుపెట్టారు. ఎంఈఓ–2 మాట్లాడుతూ నెహ్రూ ఎక్కడికి వెళ్లినా పిల్లలను వెతికి మరీ ఆప్యాయంగా పలుకరించేవారన్నారు. ఈ కార్యక్రమంలో శివశంకర్ రెడ్డి, బీడీసీలు రవిశంకర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్ : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని యోగివేమన యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు కొండపల్లిచిన్నసుబ్బారావు తెలిపారు. గురువారం పట్టణంలోని గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల్లో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఓంకారం లక్ష్మిదేవి, వెంకటేశ్వర్లు, గురుమూర్తి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాజుపాళెం: ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో రామస్వామిరెడ్డి లన్నారు. రాజుపాళెం గ్రంథాలయంలో గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆయనతోపాటు సర్వజ్ఞ హైస్కూల్ కరస్పాండెండెంట్ నంద్యాల వెంకట వారెడ్డి (బాబు), గ్రంథాలయాధికారి ఎస్.ప్రతాపుడు ప్రారంభించారు. చంద్రఓబుళ రెడ్డి, రషీద్, హరిప్రియ, నరసింహారెడ్డి, పాఠకులు పాల్గొన్నారు.

ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ నుంచి రక్షణ


ప్రొద్దుటూరు క్రైం: స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్న డాక్టర్ ప్రణీత్‌కుమార్

ప్రొద్దుటూరు క్రైం: ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ నుంచి రక్షణ పొందవచ్చని డాక్టర్ ప్రణీత్‌కుమార్ తెలిపారు. శ్రీనివాసనగర్ యూపీహెచ్‌సీ పరిధిలో గురువారం ఇంటింటి క్యాన్సర్ స్క్రీనింగ్, సర్వేను డాక్టర్ ప్రణీత్‌కుమార్ ప్రారంభించారు. సీఓ నాగజ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు. కామనూరు పీహెచ్‌సీ పరిధిలోని చెన్నమరాజుపల్లె ప్రభుత్వ పాఠశాలలో గురువారం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ప్రారంభించారు. డాక్టర్ శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, బీఎ.వరప్రసాద్, చంద్రకళ, లక్ష్మణ్, సుబ్బయ్య పాల్గొన్నారు. బొల్లవరంలో ఎన్‌సీడీ 3.0 ఇంటింటి కార్యక్రమాన్ని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శశిభూషణ్‌రెడ్డి ప్రారంభించారు. వైద్యాధికారులు భరత్ నారాయణ, ఆలీంబౌలా, నజీర్‌బాషా, హిమబిందులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

చాపాడు: మండల వ్యాప్తంగా గురువారం నుంచి ఎన్‌సీడీ సీడీ 3.0, క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలోని మండలంలోని కుచ్చుపాప గ్రామంలో ఎంపీపీ తెలిదేల లక్షుమయ్య, జిల్లా అదనపు వైద్యాధికారి డా.శశిభూషణం సర్వేను ప్రారంభించారు. వైద్యాధికారులు శ్రీవాణి, ఓబులేసు, సూపర్‌వైజర్ బాబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

పోరుమామిళ్ల: రంగసముద్రం పంచాయతీ గిరినగర్‌లో గురువారం క్యాన్సర్ గురించి వైద్యసిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడ్డ ప్రతి మహిళ, పురుషుడు పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. డాక్టర్ మేరీ ఎల్సా, డాక్టర్ కరిష్మా, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్: ముందస్తు వైద్యపరీక్షల ద్వారా క్యాన్సర్‌ను కట్టడి చేయవచ్చని జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.రవిబాబు పేర్కొన్నారు. ఎన్‌సీడీ 3.0 సర్వేలో భాగంగా గురువారం పట్టణంలోని గాంధీనగర్, శ్రీకృష్ణదేవరాయనగర్ సచివాలయాల పరిధిలో ఇంటింటికి వెళ్లి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ మల్లేష్, తొట్టిగారిపల్లె, డాక్టర్ వినయ్‌కుమార్, డాక్టర్ శరత్‌చంద్ర, శివరామిరెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

అట్లూరు: జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉమామహేశ్వర్‌కుమార్ స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించారు. స్థానిక జెడ్పీ పాఠశాల విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. గ్రామంలోని పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ హమీదాబేగం, డాక్టర్ మాధురి, మురళీకృష్ణ పాల్గొన్నారు.

1622 సర్వే నెంబరులో ఆక్రమణలు

గోపవరం: మండలంలోని గోపవరం రెవెన్యూ పొలం–2 లోని 1622 సర్వేనెంబరులోని ప్రభుత్వ స్థలం, కుంట పోరంబోకును ఆక్రమించి గుడిసెలు వేస్తున్నారు. గతంలో ఇదే సర్వేనెంబరులో వేసిన గుడిసెలను అప్పటి రెవెన్యూ అధికారులు, పోలీసులు తొలగించారు. జిల్లా సరిహద్దులో ఈ ప్రభుత్వ భూమి ఉండటంతో పొరుగునే ఉన్న పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన పలు గ్రామాల నుండి పేదలు ఇక్కడికి వచ్చి గుడిసెలు వేసుకుంటున్నారు. సకాలంలో రెవెన్యూ అధికారులు స్పందించకపోవడంతో రోజురోజుకు ఆక్రమణలు కొనసాగుతూనే ఉన్నాయి. అలాగే ఇదే రెవెన్యూ పొలం 1562 సర్వేనెంబరులో గత ప్రభుత్వం జగనన్న కాలనీకి కేటాయించారు. అందులో దాదాపు 80 మంది లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు మంజూరు చేయడం జరిగింది. సీపీఐ ఆధ్వర్యంలో జగనన్న కాలనీకి కేటాయించిన స్థలంలో పేదల చేత గుడిసెలు వేయించారు. ఇక్కడ కూడా స్థానికులతో పాటు స్థానికేతరులు కూడా అధిక సంఖ్యలో గుడిసెలు వేశారు. గుడిసెల తొలగింపులో రెవెన్యూ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఏకంగా కొందరైతే పక్కాగృహాలు కూడా నిర్మించుకుంటున్నారు. జగనన్న కాలనీలో ఇళ్లపట్టాలు పొందిన లబ్ధిదారులకు ఇప్పటి వరకు స్థలాలు కేటాయించకపోవడంతో నిత్యం తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అయినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు. తహసీల్దారు త్రిభువన్‌రెడ్డి పి.పి. కుంట వద్ద గ్రామసభ ఏర్పాటు చేసి అర్జీలు సమర్పించుకోవాలని కోరినా ఒక్కరు కూడా అర్జీలు ఇవ్వలేదు. సిబ్బంది వెనుదిరగాల్సి వచ్చింది.

ప్రణాళికాబద్ధంగా పంచాయతీల అభివృద్ధి

చాపాడు: గ్రామ పంచాయతీలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు నిధులను వినియోగించుకోవాలని మండల అభివృద్ధి అధికారి వీరకిషోర్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో గురువారం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద ప్రజాప్రతినిధులు, అధికారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రాధాకృష్ణవేణి పాల్గొన్నారు.

రాజుపాళెం: 2025–26 సంవత్సరానికి ప్రణాళిక తయారుచేసుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీడీఓ రమణారెడ్డి సూచించారు. ఎఎంపీపీ2 నారాయణరెడ్డి, జెడ్పీటీసీ అంజనీకుమారి, ఎంపీపీ సలోమిపాల్గొన్నారు.

ప్రొద్దుటూరు: ఎంపీడీఓ సానేపల్లి సూర్యనారాయణరెడ్డి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

కార్యకర్తల కోసం దేనికైనా సిద్ధం

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను సంరక్షించేందుకు ఎంత వరకైనా పోరాటం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక రాస్తా హోటల్‌లో పార్టీ కార్యకర్తలతో గురువారం జరిగిన సమావేశంలో రాచమల్లు మాట్లాడుతూ గత ఎన్నికల్లో చెప్పినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించలేదని ప్రశ్నిస్తే అన్యాయంగా, అక్రమంగా కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ, ఏ నాయకుడు ఈ విధంగా చేయలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైనా ఇంత వరకు చెప్పినవి చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. విజయవాడ వరదలపై దుష్ప్రచారం, తిరుమల లడ్డు, మదనపల్లిలో పత్రాలు కాల్చారని, షర్మిల, జగన్‌కు ఆస్తి వివాదం ఇలా ఏదో ఒక వివాదాన్ని రేపుతున్నారన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని తెలిపారు. నిరుద్యోగులు తమకు నిరుద్యోగ భృతి రాలేదని, తల్లిదండ్రులు తమకు అమ్మ ఒడి రాలేదని అడిగినా కేసులు పెట్టే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అక్రమంగా కార్యకర్తలపై కేసులు పెడితే రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలకంటే ముందుగా తాను స్పందిస్తానని తెలిపారు. పోలీసుల లాఠీలకు తన వీపు అడ్డు పెడతానన్నారు. 24 గంటలు, 365 రోజులు కార్యకర్తల కోసం పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, మల్లేల ఝాన్సీరాణి, టంగుటూరు మారుతిప్రసాద్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి, ఎం.ప్రభాకర్‌రెడ్డి, మార్తల ఓబుళరెడ్డి, గుద్దేటి రాజారాంరెడ్డి,పాతకోట బంగారు మునిరెడ్డి,పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బద్వేలు అర్బన్ : బద్వేలు డివిజన్ స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటుకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బద్వేలు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎ.చంద్రమోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై సామాజిక సేవా దృక్పథంతో పాటు పౌరహక్కుల చట్టం, అత్యాచార నిరోధక చట్టంపై అవగాహన ఉండిన వారు ఈ నెల 27వ తేదీలోపు దరఖాస్తులను ఆర్డీఓ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

గది పడగొట్టడం దారుణం

ప్రొద్దుటూరు: కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న పెద్దమ్మ ఆలయ ప్రాంగణంలో అమ్మవారి ప్రసాదం కోసం ఏర్పాటు చేసిన తన రూములను పడగొట్టారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ తెలిపారు. విలేకరులతో గురువారం ఆయన మాట్లాడుతూ తనతో వివరణ తీసుకుని రూము పడగొట్టాలని హైకోర్టు ఆదేశించిందని, అందుకు విరుద్ధంగా అధికారులు కూలదోశారని తెలిపారు. నడిరోడ్డుపై బ్రాంది షాపు ఏర్పాటు చేసినా, రిలయన్స్ పక్కన అక్రమంగా జనరేటర్ రూం నిర్మించినా అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. గొర్రె శ్రీనివాసులు ముఖ్య అనుచరుడైన అంజి తనపై కమిషనర్‌కు ఫిర్యాదు చేశారన్నారు.

ఎన్‌సీడీ సర్వే ప్రారంభం

బి.కోడూరు : స్థానిక పీహెచ్‌సీ పరిధిలోని ఎన్‌సీడీ సర్వేను గురువారం వైద్యాధికారులు డాక్టర్ వినీత్‌కుమార్‌రాజు, డాక్టర్ ఉదయ్‌కిరణ్‌ల ఆధ్వర్యంలో జెడ్పీటీసీ దావీదు, సర్పంచ్ మునిరెడ్డిల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌సీడీ సర్వే ఎంతో ప్రతిష్టాత్మకమైనదని తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

కాంపౌండ్ వాల్ పరిశీలన

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక నడింపల్లెలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ కాంపౌండ్ వాల్ కూల్చివేతను సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి గురువారం పరిశీలించారు. మాజీ ఎంపీపీ రాఘవరెడ్డితో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. వసతి గృహంలో ఎలాంటి నిర్మాణాలను చేపట్టబోమని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. కలెక్టర్‌కు నివేదిక సమర్పించి ఆయన ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని డీడీ తెలిపారు. ప్రధానోపాధ్యాయుడికి నోటీసులు ఇవ్వాలని హాస్టల్ అధికారులను ఆమె ఆదేశించారు.

భూముల పరిశీలన


మ్యాప్‌ను పరిశీలిస్తున్న జేసీ అదితి సింగ్

రాజుపాళెం: వేపంల్లి నుంచి నంద్యాల జిల్లా చాగలమర్రి వరకు నిర్మించే రెండు వరుసల జాతీయ రహదారికి సంబంధించిన భూములను జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ గురువారం పరిశీలించారు. మండలంలోని గోపాయపల్లె, పగిడాల, దద్దనాల, అర్కటవేముల, టంగుటూరు, రాజుపాళెం, వెలవలి, కొర్రపాడు రెవెన్యూ పొలాలకు సంబంధించిన భూముల రికార్డులను పరిశీలించారు. రోడ్డు పక్కన, వ్యవసాయ భూములను చూశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి, తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఏఈ సురేంద్రారెడ్డి, హుసేన్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు: మండల పరిధిలోని ప్రొద్దుటూరు, కొత్తపల్లె, నంగనూరుపల్లె, గోపవరం గ్రామాల్లో భూములను జేసీ అదితి సింగ్ గురువారం సాయంత్రం పరిశీలించారు. భూ సేకరణ విషయమై తహసీల్దారుతో జేసీ చర్చించారు.

రైతులకు విత్తనాల పంపిణీ

మైదుకూరు : మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో మైదుకూరు, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, దువ్వూరు మండలాలకు చెందిన 44 మంది రైతులకు ఒక ఎకరా సాగు కోసం నిత్య హరిత, విశిష్ట రకాల వేరుశనగ విత్తనాలను కేవీకే శాస్త్రవేత్తలు పంపిణీ చేశారు. కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ఎం.బాలకృష్ణ, డాక్టర్ శ్రీవిద్యారాణి కేవీకే శాస్త్రవేత్తలు రైతులు పాల్గొన్నారు.